The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)
GOLCONDA PATRIKA
HYDERABAD, (DN.)

ఒకవారము గడువాత ప్రతి ప్రతికకోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ ఆంగీరసనామ సం॥ కార్తీక బ॥ ౧౦ బుధవారము 23-11-32 { సంచిక ౫౫

అస్పృశ్యతా నివారణము
హరిజనుల కర్తవ్యము

గాంధిమహాత్ముని ౫ వ సందేశము

నేనిచ్చు ప్రకటనలను ప్రచురించు చున్నందుకును, తన్మూలమున నాటి యుద్దిష్టమగు ఉద్యమమునకు వ్యాప్తి కలిగించుచున్నందులకును ముద్రాపకులకు నా కృతజ్ఞతను విన్నవించుచున్నాడను. ఈ నా యైదవ ప్రకటనయందు, నేను గత వారమునందు ప్రకృతోద్యమమును గురించి పూర్తిగా విమర్శించుటకై నావద్దకువచ్చిన రాజభోజగారికిని వారి స్నేహితులకును యిచ్చిన ప్రత్యుత్తరముయొక్క సారమును యీయదలచినాను.

వారు అడిగిన ప్రశ్నలలో, ఈ ఉద్యమమునకు సాయపడుటకు హరిజను లేమిచేయగలరు. అనునదొకటి. ఇందుకు హరిజనులెంతయో చేయవచ్చును. తమతో సవర్ణహిందువులు సమానులుగ చేర నిరాకరించుచు, అందుకు సముగనముగా తమయందు చూపించి దోషములను వారు ముందుగనే యూహింపవచ్చును. హరిజనుల సంఖ్యాకులు కొందరీ దశయందున్నారనుటకు సందియములేదు. ఖా. సింహ సవర్ణహిందువులనే దూరపరెదనవియు. అస్పృశ్యతను త్రోసివేసినవెంటనే అవియు కూడ చక్కబడునవియు నే నిదివరకే నొక్కిచెప్పియుంటిని. అస్పృశ్యతా నిర్మూలనమునకు ముందు వారినీ చక్కబడవలెనని చెప్పరాదు. అయినను. యిప్పటిపరిస్థితులలో సాధ్యమగునంతవరకు హరిజన ప్రచారకులు అంత సంస్కారమును సాగించుట విధియైయున్నది.

కావున హరిజన ప్రచారకులు యీక్రింది విషయములయందు తమ శక్తిని వినియోగింపవలసి యున్నది. (౧) శౌచమును—ఆరోగ్యమార్గమును హరిజనులలో వృద్ధిచేయవలయును. (౨) పాకీపని, తోళ్లపని మొదలగు అశుద్ధవృత్తి అనుకొనబడు వృత్తులను ఆచరించు పద్ధతిని సరిచేయవలయును (౩) మాంసమును వర్జింపలేకపోయినను, అధమపక్షము శవమాంస గోమాంసములనైనను వర్జింపవలెను. (౪) మత్తు గలిగించు పానీయములను విసర్జించుట. (౫) పగటి బడులున్నచోట్లలో అన్నిందిటిలోను తల్లిదండ్రులు తమబిడ్డలను పగటిబళ్లకు పంపునట్లుచేయుట, రాత్రి బడులుండుచోట్లలో అచ్చటికి తల్లిదండ్రులే పోవుట. (౬) తమలోనేయున్న యస్పృశ్యతను బాపుట

ఈవిషయము తెలియునట్టుల జేయుటకు యీ యంశములను గురించి విస్తరించెదను. మన శీతోష్ణస్థితుల ననుసరించి రోజునకు ఒక్కసారియైనను స్నాన మవసరము. శీతోష్ణస్థితి ఎట్టిదైనను, శుద్ధమైనగుడ్డ లవసరము. హరిజనుల బావులందు నీరు సులువుగా దొరకదని నే నెరుగుదును. ప్రజలందరు వాడుకొను బావులను చెరువులను వారికి ప్రవేశము లేదు. బట్టలు మార్చుకొనవలెను. దరిద్రులు, ఎవరికైనను పరిశుభ్రమగు స్నానమునకు లోటాడునీళ్లైనను చాలునని అందరును గ్రహింతురు. ఇందుకు పరిశుభ్రమగు నొక తువాలును బాగుగా తడిపి దానితో ఒంటిని గట్టిగా తోముకొనవలెను. ఇట్లే శిరస్సునుకూడా తోముకొనిన తరువాత ఒక పొడితువాలుతో తుడుచుకొనవలెను. ఇట్లు ప్రతిదినము స్నానముచేయుచో, నీళ్లను పిండివేసిన తరువాత, ఆతడితువాలే ఒంటిని తుడుచుకొనుట కుపయోగించును. తరువాత లంగోటి కట్టుకొని ఆగుడ్డలనే సులువుగా ఉతికి ఆరవేసికొనవచ్చును ఉతికితోషస్థితి ఆటువంటిది

నేను చెప్పుదానిలో క్రొత్తదేమియు లేదని నాకు దెలియును. అయినను ఈచిన్న విషయములనే నేను నూర్లకొలది ప్రచారకులకు చెప్పవలసివచ్చినది. బి. ఏ. చదివిన పట్టభద్రులనుకూడ యీచిన్న ఆరోగ్య సహాయములను ఎరుగని వారిని నేను చూచియున్నాను.

పాకీపని నిప్పటికన్న చక్కగా చేయు పద్ధతి విషయమున స్వార్థపరులును జ్ఞానహీనులనగు సవర్ణులు అశుద్ధమును నాజూకుగా తీసివేయుటకు సాధ్యముగాకుండ జేతురు. పాకీదొడ్లు, అస్పృశ్యములగుటంజేసి వర్ణింప వలవికానంత యపరిశుద్ధముగ నుండును. వాటిలోనికి వెలుతురు సరిగా ప్రసరింపదు. అవి ఎప్పుడును చీకటిగా నుండును వాటిని కట్టినతీరును బట్టి వాటిలో ఒక భాగము మాత్రమే శుద్ధిచేయ వీలగునుండును. ఆభాగమునుకూడ సరిగా శుద్ధిచేయుట అసాధ్యము: వీటి నుపయోగించుట యన ప్రజలందరి కిష్టమునందనరకమునకు పడుటయే. అనుకూలమైన శీతోష్ణస్థితియే లేకయుండినచో, యిట్లు మలమును నూరుట కష్టపడక సౌభాగ్యవశమున పాకీదొడ్లలోని భాగమును తాము స్వయముగా శుద్ధిచేసికొనుటనుగా అస్పృశ్యులను శుద్ధిచేయు పద్ధతినిగాను నిరాకరించుటవలన యిప్పటికంటె నెంతో యెక్కువ మంది అకాల మరణము ననుభవించి యుందురు. హరిజనులీ మిక్కిలి యవసరమగు సాంఘికసేవను చేయవలసి యున్నారు. ప్రస్తుత పరిస్థితుల ననుకూలములయ్యెను. వారు శుద్ధిచేయుటకు చిన్నగడ్డపారను నుపయోగించుటకు మారుగ పద్ధతిగా నుపయోగించును శుభ్రపరచియుపని ముగిసిన వెంటనే స్నానము చేయవలయును.

నేను చెప్పియుండు ఇక్కోరము పాకీపనియందు నేను నిపుణుడనగుటచే, నేను పరిశుద్ధమగు పద్ధతియుక్తముగ చక్కగ చేయునట్టియు, అయినను పరిపరిగా చేయునట్టియు పద్ధతులను తెలుప గలను. అయినే ముఖ్యముగా పల్లెవాసులును పట్టణవాసులును యింగుతులోప్పచవలెను. ఈరుచికరము విషయమును యిత్వరలో నేను చర్చింపజాలను. త్వరపడువారు నేను సామాన్యముగా ఆరోగ్య మార్గములగూర్చియు. ముఖ్యముగ గ్రామారోగ్య మార్గములగూర్చియు. వ్రాసిన గ్రంథములను చదువుకొన వచ్చును.

పరిశుద్ధముగా తోళ్లపనిజేయుట యింతకంటె కఠినమైన సమస్య. మనలో తోళ్లు బాగుచేయువారికి శవముల తోళ్లను వలుచుటకొరకు వలిచిన తోళ్లను పనుపయోగించుటకుగాని నవీనమగు పద్ధతులు తెలియవు. తోళ్లు బాగుచేయుట యనుదాని నేనిప్పటి ఆ విప్లు కార్యకముగ నుపయోగించినాను. అగ్రవర్ణులవలనను తమముహీనముకును దేశమునకు చేసిన హీనదురాగను నేయుట గొప్పనేరము. ఇందువలన శవమును మోసికొనిపోవుట మొదలుకొనుచు పనుపయోగిన జరుగవలసిన పనియంతయు చాలమొరటుగా జరుగుచు దేశమునకు చెప్పరాని నష్టము గల్గుటయేగాక తయారగుతోళ్లు నాణ్యమునందు హీనమగుచున్నవి

కీర్తిశేషులైన దయాళుడు మధుసూదనదాసు తోళ్ళ పదును చేయుపనిని స్వయముగా నేర్చుకొని, అస్పృశ్యతా మూఢవిశ్వాసము మతనామముతో తాండవ మాడుచుండుట వలన దేశమునకు ఎంతకష్టము కలుగుచున్నదో తెలుపు లెక్కలను ఏర్పరచెను. హరిజన ప్రచారకులు తోళ్ళను బాగుచేయుట కుపయోగించు నవీనపద్ధతులను నేర్చుకొని వాటిని అనుభవసాధ్యముగ సంస్కరణ తోళ్ళపనివారికి నేర్పవలెను. హిందువులు యజమానులు ప్రతిరోజు నిజముగా చాలా క్రూరముగా బారవేయు ఉచ్ఛిష్టమును భిక్షముగా స్వీకరించునటుల వారికి బోధింపవలెను. అనేక సంవత్సరముల యలవాటువలన వారి కీ యవివేకము మొదలు పోనందు ఆగుటవలన వారియొక్కరి యొంగిళ్లను సులభముగా నెవ్వరో వారు గ్రహింపజాలకున్నారు, వారియజమానుల ఉచ్ఛిష్టమువారికి పంచభక్ష్య పరమాన్నముగనున్నది. ఎళ్లలో ఉచ్ఛిష్టభోజనము దినవాడదనియు నవయింటిలో చేసుకొన్న సంజతో ల్లలతో భిక్షాపదేయుమం దవతలనే యియు నేర్పుటవలన తమ పిల్లలను బళ్లకుపంపుట మానుకొన్న ధిలీలను నే నెరుగుదును.

తోళ్ళపని చేయువారు శవమాంసమును గోమాంసమును నువర్జించు నట్లుచేయవలెను. శాకాహారుడనగు నాకు అనేకులు చేసినటుల హరిజనులు కూడ అసలు మాంసము నే వదలుట మంచియని నేను. ఈ సంస్కారము మనకు సులభసాధ్యముగానిచో ఆనారోగ్యకరమును యుక్తిగలిపే మాత్రమును అగు శవమాంసమును, హిందూమత నిషిద్ధమగు గోమాంసమును వదలవలసినదిగా వారికి బోధింపవలెను. శవమాంసము తినుమను తీసికొనిపోయి వండులకు వారికినచ్చు ప్రతిఫలములో నొకభాగమిని చేసెదరు. కొన్ని గ్రామములలో శవమాంసమును తిని యస్పృశ్యులను కొన్నిసరస ఆంధ్రభ్యాసము గాదు నాకు చెప్పినారు, శవమాంసను లను తినుటవారికి విధియట ఇంత కుశాస్త్రపదేశన శవమాంసము ను తినుటకు నిరాకరించువారు ఆమాంసమునకు తుల్యమగు ప్రతిఫలము నడుగుటయో అది దొరకనిచో శవవాహక వృత్తిని మానుటయో సూచించునవి వారిచ్చియము. కిష్టమైన హిందువులకి శవగోమాంస ఖాదనమును మానవలెను. ఈబక్క ఆత్మనిగ్రహము సర్వజనములలో హరిజనులను పెద్దచేసి స్వసంస్కారము అస్పృశ్యతా నివారణమునకు చేయుపని సులభము చేయగలను

నాల్గవవిధములున్ను, అయిదవయుంశమున్ను హరిజనుల తటతవే అధికముగనున్న వాటింగురించి ఏమియు చెప్పనక్కరలేదు.

అస్పృశ్యులలో అస్పృశ్యతనుమానుట కడపటియంశము, ఇది మిక్కిలిత్వరగా జరుగవలెను ఉన్నతవర్ణాస్పృశ్యత తొలగింపబడనిచో అసలస్పృశ్యతా నివారణమే నున్నగుదును హరిజనసంస్కర్తలకు యిది చాలాకష్టమైనదని అయినను యీ ఉద్యమమును ముఖ్యముగా పవిత్రమైనదనియు హిందూమతములో ప్రవేశించినకల్మషమును తీసివేయుటకై ఉద్దేశింపబడినదనియు గారునమ్మినట్లైన సంస్కారమును పాటింపగల ధైర్యమున్ను నమ్మకమున్ను వారికి నుండును.

ఆట్టియుద్యమమందు పనిచేయువారు స్వార్థరహితులుగను పవిత్రహృదయులుగను యుండవలయునని నొక్కిచెప్ప బడలేదు. నేనిప్పుడొక విజ్ఞాన విభాగమును సూచించియుంటిని. ఇది అత్యుత్సాహపూరితుడగు సంస్కర్తకుకూడ తృప్తినిచ్చి అతనికాలమును శక్తిని అంతయు ఆక్రమించుకొనగలదు. అయితే సంస్కర్త గాని హరిజనుడుగాని యీదినములలో చేయగూడని యొకటి రెండు పనులు గలవు ఏహరిజనుడుగాని ఎవనియెడలగాని సత్యాగ్రహశస్త్రముగాని ఉపవాసశస్త్రముగాని ప్రయోగింపరాదు. ఇప్పుడు పరీక్షయందున్న హరిజనులు తమకును సవర్ణహిందువులకును మధ్యగల దూరమును నిర్మూలించుటకేమిచేయుదురో వారు గమనింపవలయును. హానికి సవర్ణహిందువులతో వాదుపోరాడకూడదు. వారినదెవడి యెప్పుడును మర్యాదగాను గౌరవముగాను ఉండవలెను. ఆట్టివారివడి యిప్పుడు మరిన్ని ముఖ్యము బలప్రయోగముకలన ఎన్నిటినో సంపాదింపవచ్చును. అయినను ఆత్మనిగ్రహముచే తినుక్రమే మతమును సమర్థింపవచ్చునుగాని దౌర్జన్యముచే నెంతమాత్రమున్నగాదు సవర్ణహిందువుల హృదయపరివర్తనచేత మానాక్కులను సంపాదించుకొనుట తమకు మంచిది, ఇప్పుడు తమ పాపమునకు పశ్చాత్తాపము నొందుచు హరిజనులయెడ తాముచేసిన యపరాధమునకు పరిహారమునిచ్చుటకు సకలవిధముల ప్రయత్నించు సవర్ణహిందువు లెందరో యున్నారని తెలియుచుండుటచే ఆశాపూరితుడై సంస్కర్తలు పనిచేయుటకు తగినంతకారణమున్నది. తమయుద్యమము న్యాయబద్ధమైనదని వారు గట్టిగా నమ్మవలెను దానియందు జయముగాంచుటకు ఎన్నికష్టములైనను అనుభవించుటకు తమకు శక్తికలదని ఉద్యమకర్తలు నమ్మవలెను.

ఈసారి ప్రకటనలో నేను సవర్ణులు ఉద్యమమునకు తోడ్పడుటకై ఏమిచేయగలరను ప్రశ్నకు సమాధాన మీయదలచెను.

అసెంబ్లీలో అటావాచర్చ

నవంబరు ౭ వ తేదినాడు భారతశాసనసభలో (అసెంబ్లీలో) ప్రశ్నలు వాటిజవాబులు ముగిసినతరువాత కీ॥ శే॥ సర్ అలీ యిమాముగారి ప్రశంస చేయబడెను. వారుగావించిన పలువిధములగు దేశసేవను సభ్యులందరును కొనియాడిరి.

తరువాత వాణిజ్యసభ్యులగు సర్ జోసఫ్ భోరుగారు ఈ క్రిందితీర్మానము నుపపాదించిరి. „భారతప్రభుత్వమువారు బ్రిటిషు ప్రభుత్వమువారితో ఆగస్టు ౨౦ వ తేదినాడు చేసికొనిన ఒడంబడికను తరువాత ఇనుము, ఉక్కునుగురించి చేసికొనిన సప్లిమెంటరీ ఒడంబడికను అమలులో నుంచుటకు కౌన్సిలులో గవర్నరు జనరలు సాధ్యమైనంతత్వరలో శాసనము నుపపాదించవలయునని యీసభవారు కోరుచున్నారు.”

ఈ తీర్మానముపై యుపన్యసించుచు భోరుగారు ఇంగ్లాండుదేశమువారు యిప్పుడు అవలంబించిన దిగుమతి సుంకములచట్టము సామ్రాజ్యములోని దేశముల బ్రిటిషు వారికిని యింతవరకుండిన వాణిజ్యసంబంధములను మార్చినదనియు, యిపుడు బ్రిటిషువారితో ఒడంబడిక చేసుకొననిచో భారతీయవాణిజ్యమునకు నష్టమువాటిల్లుననియు తెలిపి భారతీయప్రభుత్వమువారు ఒడంబడికను అటావాలోచేసుకొనినదనియు, నష్టము లేదన్నువారివాదము నిస్సారమని ౧౬ దేశములు దిగుమతిసుంకములు ఫలితముగా బ్రిటిషువారి క్రొత్త యొడంబడికను చేసికొనగోరుటవల్లనే తెలియుచున్నదనియు, ఒకవేళ అనుభవమందు అటావాఒడంబడిక నష్టకరమగుచో ఆరునెలలముందుగా నోటీసిచ్చి ఒడంబడికను రద్దుచేసికొనవచ్చుననియు చెప్పిరి.

తరువాత జయుద్దీనుగారు అటావా ఒడంబడిక దేశమునకు లాభకారియా నష్టకారియా యను విషయము వివాదాస్పదమైనందున దానిని ఒక యుపసంఘమువారు కొందరు నిపుణులసహాయముతో దానిని చర్చించి అసెంబ్లీవారికి నివేదిక నంపవలెనని సూచించిరి. ఉపసంఘసభ్యులుకూడ సవరణయందే పేర్కొనబడిరి.

బి. దాసుగారు మరియొకసవరణ నుపపాదించిరి భారతీయులకు బాధ్యతాయుతప్రభుత్వము లభించునరకు వారు వాణిజ్యలాభములకై ఒడంబడికను చేసికొన సంసిద్ధులుకారని అదినూచించెను.

సీతారామరాజుగారు ఒడంబడికను శాసనసభవారామోదించుటకుపూర్వము టారిఫుబోర్డువారు విచారింపవలెనని సవరించుచు, ఆరునెలలనోటీసుతో ఒడంబడికను రద్దుజేసికొనవచ్చునని చెప్పినను. యిప్పుడుండురాజ్యాంగపద్ధతిప్రకారము అట్లుచేయుట అసంభవమనియు, అటావాసభకు పోయియుండిన భారతీయులు భారతదేశమునకును బ్రిటిషుసామ్రాజ్యేతరదేశములకునుగల వర్తకముయొక్క లాభనష్టములగూర్చి విచారింపనందున ఒడంబడిక నొప్పుకొనరాదనియు చెప్పిరి:

౯ వ తేదినాడు మరల అటావాచర్చ జరిగెను. అటావా ఒడంబడికకు సంతకముచేసినవారిలో నొకరగు షణ్ముఖం చెట్టిగారు అనుకూలముగ వాదించిరి. ఆవాదమును ఖండించుచు టి. రంగాచారిగారు ఉపన్యసించిరి. వారివాదములయందలి విషయములు పూర్వచర్చయందే తెలుపబడెను. క్రొత్త విషయములను వారువాదింపలేదు.

నవంబరు ౧౦ వ తేదినాడు మరల చర్చజరిగెను. సర్ హరిసింగుగౌరువారు ప్రతికూలముగా విమర్శించుచు ప్రభుత్వమువారు అటావాఒడంబడిక సంతయును తెలుపకబిల్లుప్రధానసూత్రము లనుమాత్రము శాసనసభవారంగీకరింపవలెనని యడుగుట కండ్లుమూసికొని నోరుతెరువుడని చెప్పినటుల యున్నదనిరి. పిమ్మట బొంబాయిమిల్లుయజమానుల ప్రతినిధియగు హెచ్. పి. మోడీగారు భారతదేశముచేయు ఎగుమతులలో బ్రిటిషుదేశము నాలాదవభాగము మాత్రమే కొనుననియు ఎంతో యొక్కువభాగము అమ్ముడు పోవలెనన్న యితరదేశములమార్కెట్టుల మాళిమాన ముండవలెననియు చెప్పిరి. మరికొందరు మాట్లాడినతరువాత గౌరుగారు యీక్రిందితీర్మానము నుపపాదించిరి.

„బ్రిటిషుభారత రాయబారవర్గములవారికిని ఒటావాలోజరిగిన ఒడంబడికను పరిశీలించుటకై భారతశాసనసభ నారిదగువ పేర్కొనిన వారిని ఒకకమిటీగ నియమించుచున్నారు సర్ జోసఫ్ భోరు, సర్ ఆలనుపార్సన్స్, షణ్ముఖంచెట్టి, సేత్ అబ్దుల్లాహరూను, యస్. ఇ. జేమ్సు. యామీనుఖాను, డాక్టరు డిసోజ, బి. దాసు, సి. యస్ రంగయ్యరు సర్ అబ్దుల్ రహీం, హెచ్. పి. మోడి, డాక్టరు జయుద్దీను అహమదు, సీతారామరాజు నవాబు సర్ జుల్ఫికర్ అలీఖాను సర్ హరిసింగుగౌరుగారు ఈసంఘమువారు నవంబరు ౨౧ వ తేదీలోపుగ తమనివేదికను పూర్తి చేయవలెను. సర్ జోసఫు భోరుగారు నవంబరు ౭ వ తేదీన ఉపపాదించిన తీర్మానము ఇతరులుపపాదించిన సవరణలపై చర్చ అకమిటీవారు తమనివేదికను సభవారికి సమర్పించునంతవరకు అపుదలచేయవలెను.

ఈతీర్మానమునకు వాణిజ్యసభ్యుడు (ప్రభుత్వమువారి యనుమతిని చెప్పినతరువాత ఓట్లు తీసికొనబడి తీర్మానమంగీకరించబడెను.

ఇపుడీసంఘమువారు యింకను సాక్ష్యములను తీసికొనుచున్నారు. యస్. ఆర్. సర్కారు, ప్రొఫెసర్ ఘోషు, ప్రొఫెసర్. కె. టి. షా, ప్రొఫెసరు వకీలుగార్లు సాక్ష్యమిచ్చిరి. ౨౧ వ తేదినాటికి నివేదిక పూర్తికావలయునని చెప్పినను సాక్ష్యమె యింకను పూర్తికాలేదు.

అలహాబాదుఒడంబడిక

మౌలానా షౌకతాలీగారి నమ్మకము

మౌలానా షౌకతాలీగారు అమెరికాకు బోవుచు మార్గమధ్యమున లండనులో దిగినాడు అలహాబాదు ఒడంబడికనుగూర్చి రూటరువిలేఖరికి తనయాశను తెల్పెను. “కొందరు ముసల్మానులు ప్రతికూలురైనను మొత్తముమీద ముసల్మానులందరు యిప్పటిగౌరవయుతమగు సంధికి ఒప్పుకొనుదురని నాకునమ్మకముగలదు...... జవాబుదారిగల బ్రిటిషుమంత్రుల సమ్మతినికూడ సంపాదింపగలమను ఆశనాకున్నది...... లార్డ్సవిలింగ్డనుగారుకూడ నూతనసంస్కరణములకు తగినయవకాశము నిచ్చుటకై గౌరవయుతమగు సంధికై తనపలుకుబడిని వినియోగించెదరని నేను నమ్మెదను......తగవులతో విసుకుజెందినందున ప్రపంచమంతేయుగూడ యీసమాధానమును కనుకూలమని నాతలపు” అని మౌలానాగారు చెప్పిరి.

హైదరాబాదు

మలేరియా నివేదిక

1341 వ ఫసలీ ఆబాను నెల

1341 వ ఫసలీ ఆబాను నెలలో హైదరాబాదు నగరమందలి సర్కారు ఆసుపత్రులలోను, వైద్యశాలలలోను మలేరియాకు చికిత్సబడసినవారిలెక్క యీ క్రిందితీరున నున్నది,

	పోయిన 6 సం॥ముల లోను ఆబాను నెలకు సరాసరి లెక్క	1339	1340	1341
ఉస్మానియా ఆసుపత్రి	3570	1138	1283	1268
విక్టోరియా జనానా ,,	479	259	274	279
దూద్బౌలీ వైద్యశాల	1626	678	518	792
కమటిపుర ,,	858	680	690	449
యాకుత్పుర ,,	919	468	1022	895
మొత్తము	7452	3223	3787	3683

మలేరియా యాకుత్పుర, అలిజాకోట్ల, హుసేనిఆలం అను ప్రదేశములలో తగిలెను. 1432 ఇండ్లలోనికి మలేరియా సంబంధమగు ఉద్యోగులకు ప్రవేశ మీయబడలేదు. ముఖ్యముగా అట్టిది అలిజాకోట్ల, జామ్రాగ్గల్లి, బౌరాగల్లీలలో జరిగెను. 14 బావులు పూడ్చబడెను. ఉండేబావులు ప్యారిస్ గ్రీనుతోను చమురుతోను శుద్ధి చేయబడెను. పబ్లిక్కు తోటలలోని కొలనులను తొట్లను అల్లే బాగుచేయబడెను. చిన్నమడుగులను, మురుగు కాల్వలను, మూసినదియు హుసేనుసాగరు చెరువును నిర్విషజీవములుగ నుంచెను.

మూడవరౌండుటేబిలుసభ

మూడవరౌండుటేబిలుసభ ౧౭ వ తేదినాడు ప్రభునభాభవనమందు మెక్డొనాల్డుగారిచే ప్రారంభింపబడెను. జరిగిన రౌండుటేబిలు సభలయందు జరిగియుండిన కార్యమును యుక్తీగా జెప్పి ప్రస్తుత సభ క్రిస్మసులోగా పూర్తికావచ్చునని యాశించుచు పత్రికలను రౌండుటేబిలుసభ వృత్తాంతములు తెలియజేయువిషయమును ముగ్గురుచేరిన ఒక యుపసంఘమువారు నిర్ణయించుటకు మెగ్డోనల్డుగారు తమప్రారంభోపన్యాసమున సూచించిరి హోరుగారు మాట్లాడినతర్వాత సభ ౨౧ వ తేదీకి వాయిదావడెను.

౨౧ వ తేదీన జరిగినసభలో సంస్థానపతినిధులు పాల్గొనలేదు. ఇందుకు రాష్ట్రీయవిషయములు చర్చింపబడుటయే కారణము. ౧౮ మంది ఉపన్యసించిరి. వారిమాటలుచూడ లోథియను కమిటీవారి సూచనలే అంగీకారము బొందునటులుండెను.

అస్పృశ్యులకు

దేవాలయప్రవేశమును

శాస్త్రములు నిషేధింపలేదు

సనాతనసాంఘికులకు సవాలు

సక్కూరులోని సికింద్రాబాదులో సాధారణాస్యసమాజమున కధ్యక్షులగు సాధకసిద్ధాన్తావధగారిటులు మాకు వ్రాయుచున్నారు:—

నేను కల్లికోటనివాసులగు జామొరినుగారికి ఒక టెలిగ్రాము నంపియుంటిని అది ౧౯ వ లేక ౧౭ వ తేదినాటి పత్రికలలో ప్రకటింపబడి యున్నది. శాస్త్రములు దేవాలయములలోనికి ప్రవేశమును ఎవరికి నిరాకరించుచున్నవో అట్టిచండాలురు యిప్పటి నిమ్నసంఘములవారు కారని నేనందులో నిరూపించియుంటిని. అది టెలిగ్రాము అయియుండుటంజేసి, సంపూర్ణసంస్కృతల వాదవివరములను నేను పూర్తిగా దెలుపలేకపోతిని కాన యిప్పుడు ఆపనిచేసెదను.

శాస్త్రములును, ఆగమములును ఈక్రిందచెప్పబడినవారు దేవాలయములలోనికి ప్రవేశింపరాదని విధించుచున్నవి:—

౧. దొంగలు, ౨. చండాలురు, ౩. పతితులు, ౪. కుక్కలు, ౫. రజస్వలలు, ౬. సూతకముగలవారు, ౭. జాతాశౌచముగలవారు, ౮. పుల్కసులు, ౯. క్రొంగుబోతులు, ౧౦. శ్వపచులు, ౧౧. మ్లేచ్ఛులు, ౧౨. భిన్నమతావలంబులు, ౧౩. వేదబాహ్యులు, ౧౪, నాస్తికులు.

పైవానిలో ౨,౮, ౧౧ నెంబర్లవానినిగూర్చి మాత్రము చర్చించినజాలును. బ్రాహ్మణస్త్రీకి శూద్రునివలన జన్మించిన బాలుడుచండాలుడునిషాదునికి శూద్రవలన పుట్టినవారు మ్లేచ్ఛు డనాగరికుడు.

నిమ్నవర్గములవారు పై ముగ్గిరిలోను అవగాసంబాలపుల్కసమ్లేచ్ఛులలో జేరరు. అందువల్ల నిమ్నవర్గములవారు దేవాలయములలో ప్రవేశించుటకు నిషేధమేమియు లేదని నేను నొక్కిచెప్పగలను. మిగిలినవారు, అనగా, దొంగలు మొద

లగువారు నిమ్నవర్గముల వారిలో నే చేరుదురని చెప్ప వీలులేదు. అందువల్ల వారికి విధించిన నిషేధము బ్రాహ్మణునితో సహా అన్నివర్ణముల వారికి నివర్తించును. అదే, వేమనపదవడిగలవాడైను సర్వమందు చండాలునికిగూడ చెల్లును

సనాతనవాదులు నిమ్నవర్గమువారు దేవాలయములలోనికి వచ్చుటకు ప్రతికూలురుగనున్నారు ఈ క్రిందివారి కేవలకైనను దేవాలయప్రవేశమును నిషేధించువాక్యములను శాస్త్రములలో చూపుడని నేను వారిని సవాలు చేయుచున్నాను:—పరయాలు, చెకిలియాలు, ఇజువాలు, పులియాలు మాలలు, మాదిగలు, ధేడులు, చామారులు, మాహారులు, మాంగులు, నేష్ఠులు మొదలగువారు.

పై వ్రాసినదాని ప్రతులను, వాదమునకు సవాలుజేయు జాబులతోసహా కవర్లలోనుంచి రిజిష్టరు పోస్టుద్వారా ౧. కల్లికోట జామొరినుగారికిని, ౨. శృంగేరి మఠాధీశ్వర శంకరాచార్యులవారికిని ౩. కుంభకోణ కామకోటి పీఠాధీశ్వర శంకరాచార్యులవారికిని. ౪. అహోబిల మఠాధీశ్వరునకును, ౫ ఉడిపియందుండు మాధ్వాచార్యులవారికిని పంపినాను. మహాత్మాగాంధిగారికిని వైస్రాయిగారికినికూడ నీవిషయము తెలియుటకై కొన్ని ప్రతులను పంపినాను.

ముగించుటకు ముందు నేనీవిషయమును సూచించెదను. నేను క్షౌత్రరాహుడను కాను, దాక్షిణాత్యుడను. నేను తంజావూరు మహారాష్ట్ర బ్రాహ్మణకుటుంబమునకు చెందినవాడను. ఈ కుటుంబమువారిది మదరాసు రాజధానిఅయితే వారు హైదరాబాదు సంస్థానమునకువచ్చి చేరిపోయినారు.

హైదరాబాదు

ప్లేగునివేదిక

౧౩౪౧ వ ఫసలీ ఆబాను నెల

హైదరాబాదు నగరమున ప్లేగు ౧౩౪౧ వ ఫసలీ ఆబాను నెలలో ప్రారంభమయ్యెను.

నగరములో ప్లేగు తగిలినవారు ౭౧ మంది ఇతర స్థలములలో ప్లేగు తగిలి నగరమునకు వచ్చినవారు ౧౭ మంది ఆ ౧౭ మంది చికిత్సకై ఐసోలేషను ఆసుపత్రిలో ప్రవేశపెట్టబడిరి.

పోయిన ౫ సంవత్సరములలో ఆబాను నెల యందు ప్లేగు ఉపద్రవము క్రింద చూపిన విధముగనుండెను.

ఫసలీ	నెల	ప్లేగుతగిలినవారు	ప్లేగువలనచచ్చినవారు
౧౩౩౭	ఆబాను	౦	౦
౧౩౩౮	,,	౬	౬
౧౩౩౯	,,	౬౦	౩౧
౧౩౪౦	,,	౦	౦
౧౩౪౧	,,		
ఈనాటివారు		౭౧	౧౫
ఇతర స్థలములనుండి వచ్చినవారు		౧౭	౭

హైదరాబాదు మునిసిపాలిటీ సరిహద్దులలోను పరిసర గ్రామములలోను ఎలుక పోటు సంభవించినవి. పరీక్షాలయమునకు ౧౫౬౬ ఎలుకలు పంపబడినవి అందు ౬౦ ఎలుకలు ప్లేగు తగిలినవి యైయుండెను. ౭౫౧౮ యిండ్లలో పొగవేయబడెను ౭౧౧ యిండ్లలోని సర్వాయువు పరిశుభ్రము చేయబడెను ౬౫,౦౫౯ ఎలుక బొందలు పూడ్చబడెను ౧౬౬౮౪ మందికి ప్లేగు టీకాలు వేయబడెను. ఆరోగ్యశిబిరములు క్రొత్తగా స్థాపితము లయ్యెను ౭ యికిలేకిపరులకొరకు ప్రచారము కల్పించబడెను.

౩౭ పరిసర గ్రామములయందు ౬౫౫ యిండ్లలో సర్వాయువు పరిశుభ్రము చేయబడెను ౭౧౫ యిండ్లలో పొగవేయబడెను ౧౧౧౫ ఎలుక బొందలు పూడ్చబడెను. ౪౧౭ మందికి ప్లేగు టీకాలు వేయబడెను ప్లేగు ౫ గ్రామములలో తగిలెను.

౭ జిల్లాలలో ప్లేగు వ్యాపించెను. ౧౮౭ మందికి తగిలెను ౧౫౬ మంది చచ్చిరి. ౫౫౭౭ మందికి టీకాలు వేయబడెను ప్లేగుతగిలిన గ్రామములు వదలబడెను.

బర్మా యెన్నికలు: విభజన ప్రతికూలుర విజయము

బర్మా హిందూదేశమునుండి విడదీయబడవలెనా లేదా యను విషయమును నిర్ణయించుటకు బర్మాలో ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికల ప్రకారము విభజన ప్రతికూలురు గెల్చిరి. శాసనసభకు ఎన్నుకొన బడవలసినవారు ౮౦ మంది. అందులో క్రొత్త ఎన్నికలవలన గెల్చినవారిలో ౪౭ మంది విభజనము కూడదనువారు ౨౯ మంది విభజనము కోరవలెనువారు. ౯ మంది తటస్థులు. వీరియభిప్రాయ మెటులుండునో యింకను తెలియుటలేదు.

బర్మా గవర్నరుగారు అధికసంఖ్యాకులగు విభజన ప్రతికూలుర నాయకునిపిలిచి మంత్రివర్గ మేర్పరుపవలసినదిగా కోరెను. అందుకు అతడు నిరాకరించెను. అందువలన ప్రతిపక్ష నాయకునికి గవర్నరుగారు మంత్రివర్గ మేర్పరచు బాధ్యతను యీయజూచిరి. అతడును నిరాకరించెను.

ఈవిషయమును గురించి పత్రికలు ఆశ్చర్యపడుచున్నవి. హారు మొదలగు కొందరు బ్రిటిషు ప్రముఖులు నియోజకుల పొరపాటు జరిగిన ఘోషించుచున్నారు. ఇట్లే కన్సర్వేటివు పత్రికలును వాదించుచున్నవి. అయినను ప్రభుత్వమువారు నూతనశాసన సభాభిప్రాయము కూడ కనుగొనవలెననున్నారు. నామినేటెడ్ మెంబర్ల సహాయముతో విభజన ప్రతికూలురను గెలువవచ్చునని ప్రభుత్వమువా రాశించునట్టుల వదంతులు బయలుదేరినవి. విభజన ప్రతికూల పక్ష నాయకుడు నామినేటెడు సభ్యులు వోటుజేయుట అసంభవమనియు. యిది మెక్డొనల్డుగారి సూచనకు ప్రతికూలమనియు యనిరి

కాంగ్రెసు ధనముపై దాడి

కాంగ్రెసు నిబ్బున్నదని యనుమానించిన మరియొక చోటిపై పోలీసువారు దాడివెడలి ౭ మందిని అరెస్టుచేసి. అనేకములగు కాంగ్రెసు పత్రములను. ౬౦౦ రూపాయల రొక్కమును తీసికొనిపోయిరి అరెస్టు అయినవారిలో ఒకరు కోశాధికారులట, తక్కినవారు కార్యకర్తలట.

క్వెట్టా భూకంపమువలన జరిగిన నష్టము చాలా కనబడలేదని ఆయనొప్పుకొనుచున్నారు.

యం. మల్లయ్య అనువరని గురించి ౯౫ సంచిక గోలకొండ పత్రికలో వ్రాయబడిన అంశములకు పత్రికా సంపాదకులుగాని ప్రకాశకులుగాని యుత్తరవాదులు కారని మా పాఠకులు తెలుసుకొందురు గాక. గో. ప. సం||

అసెంబ్లీ: క్రిమినల్ లా బిల్లు చర్చ

అసెంబ్లీలో ౨౭ వ తేదివాడు క్రిమినల్ లా బిల్లు మొదటి క్లాజు చర్చింపబడెను, బ్రిటిషు ఇండియాలో సైనికులగాని, వైమానిక సైనికులగాని, నౌకోద్యోగులు వారి యుద్యోగమునుండి తొలగించుకొనునట్టుల ప్రేరేపించు యుండుటవల్ల శిక్షార్హమగుచున్నది. అనధికార సభ్యులు ఈ భాగమును తీసివేయుటకు మొదట యత్నించిరి. అది సాధ్యము కాకపోగా దాని తీవ్రతను తగ్గింపజూచిరి. అదియు వీగిపోయెను. ౫౩ మంది అనుకూలురుగను ౭౦ మంది మాత్రము ప్రతికూలురుగను ఓటువేయుటవలన క్లాజు అంగీకరింపబడెను.

ఇండియా దేశ స్థితి ఇండియా లీగు ప్రతినిధుల యభిప్రాయము

ఇండియాను ౭౦౦౦ మైళ్ళకంటె ఎక్కువ దూరము నుండుటవల్ల ఇండియా విషయమున నిజము తెలియని ఇంగ్లీషు వారికి, నిజపరిస్థితులను దెల్పుటకై కొందరు ఆంగ్లేయ ప్రముఖ వ్యక్తులు ఇండియాలో సంచారము చేసిరి. అందరకన్నిటిరాగా వారు సంచారమును ముగించి నవంబరు ౨౦ వ తేదీనాడు లండనుచేరిరి.

ఇండియాకు వెళ్లిన ప్రతినిధులందరు ఇండియాలో బ్రిటిషువారి విధానమును తీవ్రముగా విమర్శించిరి. ఇండియాలో ప్రస్తుతమున్న పరిపాలనా విధానము చాల ఆక్షేపణీయముగా నున్నది. అచటిప్రజలు ధనహీనులగుటవలన చాల కష్టపడుచున్నారు. కనువుపుట్టినదని అధికారులు ప్రకటింపక పోయినను అచట కరవు లక్షణములే యేర్పడియున్నవి. ఇపుడు ఇండియావారితో సమాధానమును కలిగించుకొనుటకు బ్రిటిషు దొరతనమువారికి మంచి యవకాశము చిక్కినది. ఇప్పుడు దొరతనమువారు ఉపేక్షించినచో వారలు సిద్ధపడకపోవుదురు అని ప్రతినిధులందరు ఏకగ్రీవముగా చెప్పిరి.

ఇండియా లీగు సభ్యులలో నొకరైయున్న విల్కిన్సను కన్యగారు. ప్రస్తుతము యిండియాలో తీవ్రము సందిగ్ధస్థితి యేర్పడినది. ఇది ఎల్లకాలము నిలుచుయుండినచో, మీము వ్యాపారమును సాగించుట కష్టము. ఇక్కడ దొరతనము వారు ప్రస్తుతాకార పాపాలాడేగూడదు. ఇప్పుడెట్లైనను సామరస్యమును కలిగించుకొనవలెను. లేనిచో యిండియా గూడ ఐర్లాండువలెనే యగును'' అని మదరాసులో నొక సభయందు ప్రసంగించిరి అని చెప్పిరి.

„ఇండియాలో ప్రజలందరునుగూడ కాంగ్రేసువారే, ఇండియాలోని యింగ్లీషువారిలో యావన్మంది స్త్రీ పురుషుల జీవితములను గాంధిగారే కాపాడుచున్నారు.

„ఇండియాలో బ్రిటిషువారికి గల పోలీసు అధికారు లందరిలో గాంధిగారే మిక్కిలి గొప్ప పోలీసు అధికారి అని ప్రజలు చెప్పుచుండు మాటలో నెట్టి యతిశయోక్తియు నులేదు. వార్టికన్యగా రొకసారి పోలీసు కానిస్టేబులును గాంధిగారి యారోగ్యమును గూర్చి యడుగగా నిన్ను అరెస్టుచేసెదనని అతడామెను బెదరించెను. ఒకపట్టణమువ టాక్సీలవా రెవరును మమ్ముల నెక్కించుకొనగూడదని పోలీసువారాజ్ఞాపించిరి. మేము యిండియాలో నున్నంతకాలము పోలీసు గూఢచారులు మావెంటనే యుండిరి. అచట కఠిన విధానము మిక్కిలి తీవ్రముగా నున్నది.

౧౯ నెలల క్రితము ఇండియాలో నుండిన పరిస్థితుల కంటె నేటిపరిస్థితులు నూటికి నూరురెట్లు బాగుపడినవనియు భారతీయులకిపుడు నూటికినూరురెట్లు సౌఖ్య మధికమైనదనియు మాతో రాజ్యసచివ పలికెను. ఈ విషయమును మేమొక మహమ్మదీయ నాయకున కెరింగించితిమి. అతడు కాంగ్రేసుకు చేరినవాడు కాడు. రాజ్యప్రతినిధి అభిప్రాయముతో నేనెంతమాత్రి[illegible] భవింపజాలనని అతడు మా కెరింగిజచెను. రౌండుటేబిల్‌లో నిజమైన భారతీయుల ప్రతినిధులు లేరు గాన దీనిం వారికెట్టి యాదరణమును లేదు" అని మాటున్నగారును త[illegible] నవారుకుగూడ నిలేఖులతో జెప్పిరి.

కాలమాన నివేదిక

౧౩౪౧ ఫసలీ దై ౧ వ తారీఖుతో అంత్యమగు వారము

ముఖ్యవిషయములు

శీతోష్ణస్థితి:—ఈ వారము ఔరంగాబాదు, ఫర్భని, బీరు; నాందేడు- ఉస్మానాబాదు నిజామాబాదు, ఆదిలాబాదులలో తప్ప తక్కిన యన్నిచోట్లను వర్షము తక్కువగను మధ్యస్థమునకు మధ్యరకముగా కురిసినట మొత్తముమీద రాష్ట్రమందంతయు ౦.౯౧ ఇంచులు కురిసినది.

[illegible]రులు:—బీదరు నిజామాబాదులలో కొన్నిచోట్ల చెరకుపైరు నిలిచియున్నది. ఖరీపు కోత వర్షపుగా జరుగుచున్నది. తెలంగానాలో కొన్నిచోట్ల ఆబీకోత ఎక్కువగుచున్నది. గుల్బర్గా రాయచూరులలో అచ్చటచ్చట కరీపు పైరుకు వర్షమువల్ల నష్టము కలిగినది. మెదకు నిజామాబాదులలో కొన్నితావులందు అనమృద్ధ వర్షముచే ఆబీపైరుస్థితి దరిద్రముగా నున్నది. కరీం నగరులో కొన్నిచోట్ల యిట్టిస్థితి పురుగుల బాధవలన సంభవించినవి. కొన్నిచోట్ల రాబీవిత్తనము చల్లుచున్నారు. మరికొన్నిచోట్ల మొలకలెత్తు చున్నది.

వ్యవసాయసామగ్రి:—త్రాగుటకు నీరును తినుటకు మేతయు చాలును. ఔరంగాబాదు మహబూబునగరు, నల్గొండ, నిజామాబాదు ఆదిలాబాదు, కరీంనగరులలో పశువుల రోగము అచ్చటచ్చట ఎక్కువగా నున్నది.

ధాన్యముల ధరలు:—ఈ వారమందు చిల్లరధర లిట్లుండెను:—

గోధుమలు హాలీ రూ ౧ కి ౯॥ శేర్లు
బియ్యము „ ౯ „
జొన్నలు „ ౧౫॥ „

పోయినవారమం దిట్లుండెను:—

గోధుమలు హాలీ రూ ౧ కి ౯॥ శేర్లు
బియ్యము „ ౭॥। „
జొన్నలు „ ౧౩॥। „

పోయిన సంవత్సరమిదేవారమం దిట్లుండెను.

గోధుమలు హాలీ రూ ౧ క ౭॥। శేర్లు
బియ్యము „ ౬॥ „
జొన్నలు „ ౧౯॥। „

క్రిందిపట్టికలో ౧౩౪౨ ఫసలీ అజూరు నెల రెండవ సగమందు మొత్తముమీద మ॥ ఘ॥ వ॥ నిజాము రాష్ట్రమంమ వివిధ ధాన్యములు ఇకహాలీ రూపాయికు సరాసరి ఎన్ని శేర్ల చటాకులు దొరకెనో తెలియును.

ధాన్యము	శేర్లు	చటాకులు
మెరటురకపుబియ్యము	౪	౧౮
మొదటి రకపు వడ్లు	౧౬	౧౧
రెండవరకపువడ్లు	౧౯	౨
గోధుమలు	౯	౩
జావారు	౧౮	౨
బాజ్రా	౧౮	౫
రాగులు	౧౫	౧౫
మొక్క	౧౮	౧౮
ఉలవలు	౧౧	౧౨
పెసలు	౧౨	౧౫
ఉప్పు	౪	౧౫

"జారిష్" "నిగారిష్" [illegible]కు బదులు "తర్కీబ్"

ఎ. యల్ బిన్నిగారు స్థానపగా సదర్ ఆజమ్ బహదూరుగారు మ ఘ [illegible]రించిన నిజాము సంస్థానము నందుండుఆపీసులలో నన్నింటిలోను సర్కారువారి ఉత్తరప్రత్యుత్తరముల యందు "గుజారిష్" నిగారిష్" అను పదములకు బదులు "తర్కీబ్" అనుపదమును వాడుటకుఆజ్ఞనిచ్చిరి.

గోలకొండ పత్రిక

[illegible]

బుధవారము

పు: పాలక [చిత్తు] శాసనము

హైదరాబాదు నగరము యొక్క పుర పాలక శాసనము (ఫ[illegible] సహాయాబల్దా) స్వాంలో అంగీకారము పొంది నెరవేరుచున్నది యు. ఇది ఇప్పటి శాస్త్రానుసారము [illegible] విష యమున [illegible] నిర్వాహము [illegible] యంశము [illegible] దాచుకొనే [illegible] యిలో రాసున్నది ఎవరును తెలుసియుండలేము. ఈ శాసన సంబంధమైన చిత్తు [illegible], మన శాస ననిర్మాణ సభ యొక్క [illegible] గడచిన [illegible] యుండెనని తెలియుచున్నది [illegible] ప్రపంచము నందలి మాట [illegible] హిందూ దేశ మునందలి బ్రిటిష్ [illegible], నాగరిక [illegible] ఎన్ని యో రాజకీయ [illegible] మన [illegible] హైదరా బాదు నగరపు పుర పాలక సంఘ [illegible] శాసనా ధికారమైన లభించి యుండలేదు [illegible] తొలగి హిందూదేశములోని నాల్గవదగు మన రాజధానీ నగరమున నట్టి శాసనము [illegible] సంగతి వినిన [illegible] సంతోష [illegible]? ఎంతో కాలము [illegible] "ఇక [illegible]" అని దేనిని గూర్చి [illegible] చుండెరో అది [illegible] యాలస్యముగా నైననేమి తుదకు లభించు సూచనలు గానవచ్చు ట సంతోష ప్రదము!

ముసాయిదా శాసనము ప్రకారము పురపాలక సంఘము న 33 సభాసదులుండుదురు. వీరిలో పద నలుగురు ప్రభుత్వము వారిచేత [illegible] ఒడు దురు. వీరిలో [illegible] లోకుల. [illegible] ఉద్యో గులు [illegible] వారి [illegible] సంబంధ [illegible], [illegible] పెద్ద [illegible] రును, ము[illegible] బుదురు [illegible]. పెద్దజాగీరు దారులలో [illegible] వారలలో [illegible] ప్రధాన మంత్రిగారు [illegible] అని మాయభి[illegible]. ఇక మిగిలియుండు పదుమ్ముగురు నగరమునగల పనుమూడు [illegible] ఎన్నుకొనబడ దరు. సారాంశమేమనగా నగరవాసులకు ప్రజా ప్రతినిధులను ఎరివారు మొత్తము ముప్పది నలు గురిలో [illegible]. అనగా ప్రజా ప్రతినిధుల అల్ప[illegible]లని తేలుచున్నది.

[illegible] ఇచ్చు వధికారము పదునెనిమిది వత్సరముల వయసుగల వారికి గలదు. వీరు ము ప్పది రూపాయలు సంవత్సరమునకు చెల్లించువారు గగాని సంవత్సరమునకు రెండువేల రూపాయల

ఆదాయము గలవారుగగాని యుండవలయును. ఇవరమిగిరి [illegible] మా తలంపు

[illegible] ప్రజాపక్షము మా [illegible] భిప్రాయము [illegible] అవసర్మ మనుకొని తలంచి రెండుమాటలు చెప్పదలచి యున్నాము. ఈ శాసనము [illegible] నిరీక్షించుచు [illegible] బహు జనకముగా [illegible] ఎన్నుకొనెడి ప్రతినిధుల సంఖ్య అధికముగా [illegible] ముంచుటయే [illegible], జాగీర్దారు [illegible] ప్రతినిధులు, ప్రభు [illegible] తమ [illegible] భుత్వ [illegible] చెప్పవలసిన [illegible] లేదు. [illegible] అభిప్రాయ [illegible] కలి గిన సమయమున ప్రజాపక్షమునకు పరాజయము అనివార్యముగా [illegible]. కనుక ప్రజాపక్ష మునకు ఒకహెచ్చు సంఖ్యలభించుటకు మాయభిప్రాయ ము[illegible] ఉచితము [illegible] పన్ను చెల్లించువారికి కూడ వోటు లభించు మార్గముండిన బాగుగ నుండును. స్త్రీలకు [illegible] చో ఉన్న దో లేదో [illegible] తెలియదు. ఉండిన [illegible] సహాయముగ నుండగలదు. ఎక్కువ [illegible] సెలెక్టు కమిటీవారిచే [illegible] చిత్తు శాసన ము [illegible] తెలియదు

మొత్తము మీద [illegible] పుర పాలక శాసనము యొక్క నిజాము రాష్ట్ర మున [illegible] కలుగజేసినందులకు మన దేశవాసులు [illegible] ఇట్లే క్రమముగా లో కల్ ఫండు సంఘముల శాసనము, [illegible] పాలిటిల శాసనము, మనదు శాసన నిర్మాణ సభాశాసనములు [illegible] వెలువడు [illegible] అనుగ్రహించునట్లు మనము ఆ పరమేశ్వరుని దయామయులగు ప్రభుత్వము వారిని ప్రార్థించ [illegible].

[illegible]లహాబాదు ఒడంబడిక

మౌలానా షౌకతాలీ గారి సమర్థనము

"[illegible]లహాబాదు ఒడంబడిక [illegible] మహమ్మదీయుల [illegible]"

లండను, నవంబరు [illegible]

మౌలానా షౌకతాలీగారు [illegible] లండనులో [illegible] ను [illegible] "[illegible]లహాబాదు ఒడంబడిక [illegible] మన [illegible] హిందువుల [illegible] మహమ్మదీయుల [illegible] వరి [illegible] ప్రభుత్వము [illegible] అధిక సంఖ్యాక [illegible] ద్వారా [illegible] అన్నారు. ఆ. ప్రె.

బొంబాయి శాసనసభ

ప్రభుత్వమునకు విశేషాధికారము నిచ్చు బిల్లు చర్చింపబడుట

[illegible] బొం బాయి శాసనసభలో ప్రభుత్వమునకు విశేషాధికారమునిచ్చు [illegible] శాసనము [illegible] బిల్లు [illegible] మూల [illegible] ప్రభుత్వ [illegible] పాలు [illegible] మూడవ [illegible]

మ॥ ఘ॥ వ॥ నిజాము గారి రాష్ట్రమునందు చెఱకుపంట

౧౩౪౧-౪౨ ఫసలీ సంవత్సరమునకు యాదాస్తు.

ఇది రెండవ అంచనా. ఇందు చెఱకుపైరువేసిన ప్రదే శము యొక్క విస్తీర్ణమును ప్రస్తుతమా పైరు యొక్క స్థి తిని తెలుపబడియున్నది. ఈ అంచనాకు తాలూకా ఆఫీసర్లు పంపిన విషయములే యాధారము.

పోయిన సంవత్సరమునందు చెఱకు [illegible] ఎకరాల భూమి [illegible] వినియోగింపబడెను. ఇప్పుడు అది [illegible] ఎకరాలు [illegible]. ఇట్లు [illegible] ఎకరములు చెఱకుపైరు [illegible] భూమి విస్తీర్ణములో [illegible] కారణము [illegible] తాలూకాలనుండి తెలుపబడిన సంఖ్యలకంటె [illegible] తెలుపబడినవి.

అన్ని జిల్లాలలోను [illegible] పెరుగుట [illegible] సమముగా [illegible]

[illegible] నెర్పరచుటకు నిరాకరించుట

ప్రెసిడెంటు హిండెన్బర్గుగారికి [illegible] మంత్రి [illegible] నెర్పరచుటకు నిరాకరించిరని తెలియుచున్నది [illegible].

పంజాబు [illegible] అమెండుమెంటు బిల్లు గెల్చినది

లాహోరు [illegible] నవంబరు

పంజాబు శాసనసభయందు [illegible] బిల్లు [illegible] గెల్చినది. ఈ బిల్లు ప్రభుత్వమునకియ్యు విశేషాధికారముల [illegible] హిందూ [illegible] శాసనసభలో [illegible] యు. ఆ. ప్రె.

ప్రత్యేక దైనిక ప్లేగు నివేదిక

ఈక్రింద యుదహరించిన సంఖ్యలు ప్లేగు ప్రారంభమై [illegible] నగరము, [illegible] గ్రామము లు, [illegible] ప్లేగు [illegible] యొక్క [illegible] మొత్తములు [illegible].

[illegible] ప్లేగువలన మరణించినవారి సంఖ్య

[illegible]

తెలంగాణా ప్రజల నివేదనము

వైరా ప్రాజక్టు గ్రామముల తనిఖీ

అలిజాగారు అవ్వల్ తాలూకుదారు, సా॥ మధ్వరం
తాలూకుదారు సా॥ ఉస్మానియా సా॥ గార్ల
[illegible]

గ్రామముల తనిఖీ: [illegible] అవ్వల్ తా॥ గారు మధ్యర సా॥ [illegible] ఇచ్చిటను యీ ప్రాజక్టు క్రిందని భూముల పరిశీలించి రైతు [illegible] కష్టముల స్వయముగా గమనించు[illegible]. [illegible] తేదీ [illegible] తేదీ సాయంత్రము [illegible] వెళ్లినారు. శ్రీ వారు ఇచ్చటనున్న [illegible] కాలములో [illegible] క్రమముగా [illegible] గ్రామములు చాలనై [illegible] అందలి పరిస్థితుల విపులముగా [illegible] గయ్యాళి [illegible] ప్రజాహితైక తత్పరులు [illegible] వైరా ప్రాజక్టును [illegible] వారి [illegible] భోగ [illegible] మొహియిద్దీను సా॥ [illegible] తదితరోద్యోగులను [illegible] [illegible] జనులకు సహాయభావముతో [illegible] ప్రాజక్టు [illegible] గ్రామములకు వెళ్లి [illegible] భూముల [illegible] పరిష్కరించిరి. ఇంతేగాక విద్యాభిమానులు కొందరు [illegible] నిర్మాణము [illegible] సంతోషకరము. [illegible] ప్రజాహితాభిలాషయు సునిదర్శనము [illegible]

వైరా పాఠశాలలు [illegible] సోమవారం, [illegible] పాఠశాలలను [illegible] అను [illegible] ప్రసాదమును [illegible]. [illegible] తేదీ సాయంత్రము [illegible] వైరా పాఠశాలను పరీక్షించి, [illegible] ఉపాధ్యాయుని [illegible] తాలూకా [illegible] ౧౩౪౨ సంవత్సరమే [illegible] శ్రీ [illegible] అవ్వల్ [illegible] ప్రసాద [illegible] [illegible] పాఠశాల [illegible] ఇందాది [illegible] పాఠశాలలకన్న మిన్నయై; నూతనపద్ధతులపై విద్యావిధానము నడుపబడును. [illegible] ఇప్పటికే పాఠశాలలో [illegible] విద్యార్థులు శిక్షణ నొందుచున్నారు. [illegible] ఉర్దూ, [illegible] సంస్కృతాంధ్రాంగ్ల [illegible] ఇది వృద్ధిపొందుటకు [illegible] [illegible] విద్యాశాఖాధికారులును [illegible] [illegible] ప్రచారమును.

ఆవరాపక్షమున [illegible] మాతృభాషాలయము [illegible] పాఠశాలల ఉపాధ్యాయులు [illegible] సమావేశమై [illegible] విద్యావిధానము [illegible] [illegible] సర్వతోభివృద్ధికి [illegible] అవిరతమై [illegible] ఉపాధ్యాయుల [illegible] దేశకల్యాణాభివృద్ధికి ప్రథమసోపానము [illegible] [illegible] సర్వతోముఖాభివృద్ధి [illegible] ఉపాధ్యాయులు [illegible] [illegible] [illegible] [illegible] సంతోషకరమగు [illegible] సూచించెను.

గ్రామముల యసౌకర్య నివారణము:— వైరా ప్రాజక్టు క్రిందకొన్ని గ్రామములచుట్టును పల్లపుభూములు [illegible] కొన్ని గ్రామములలోనికి [illegible] పోవు [illegible] [illegible] గ్రామములలోనికి [illegible] [illegible] గ్రామములచుట్టు [illegible] [illegible] గ్రామము [illegible] [illegible] గ్రామములకు [illegible] ఆ గ్రామముల [illegible] [illegible] గ్రామములలో [illegible] [illegible] ఒక గ్రామములో [illegible] [illegible] పోయినది.

అస్పృశ్యతా నివారణ

బూర్గంపాడు

(స్వకీయ విలేఖరి)

పాల్వంచ తాలూకా ముఖ్యపట్టణమగు నీ గ్రామమునందు చాలాకాలమునుండి నివున్న [illegible] శ్రీ [illegible] స్వామి [illegible] గారు తమ [illegible] భావవోయు చుండుట గమనింప దగిన విషయము. ఈ గ్రామము నందు షుమారు ౪, ౫ [illegible] పంచములు [illegible] జీవించుచున్నారు. ఈమధ్య [illegible] వకీలుగారు [illegible] యువకులు కలిసి అస్పృశ్యతా నివారణ ప్రాయశ్చిత్తాగమ [illegible] తవైభవముతో శ్రీ సత్యనారాయణ వ్రతము [illegible] హరిజనులతో ఫలహారములు సేవించి కలసి మెలసి [illegible] శుభసూచకము. [illegible] ప్రముఖులు [illegible] హరిజనులు, [illegible] నొక్కచోటికి సమావేశము చేయుచు హరిజనో [illegible] విషయముల [illegible] [illegible] కల్గినది. చాలమంది మధ్య [illegible] [illegible] స్నానపాన వేష భాషాదులందు పరిశుభ్రత గమనించు చున్నారు. హరిజనోద్యమ ప్రయత్నము [illegible] తెలుసుకొనుట [illegible] [illegible] భజన సమాజము నెలకొల్పి సంకీర్తనములు గావించుకొను చున్నారు. [illegible] విద్యలేదని [illegible] [illegible]. వీరల విద్యాభివృద్ధికి యొక పాఠశాలను నెలకొల్పుటకుగాను శ్రీరాయి [illegible] వకీలుగారు [illegible] తెలియుచున్నది. వీరియభివృద్ధికన్ని విధముల [illegible] చేయుచున్నారు [illegible] ప్రశంసనీయము. ప్రభుత్వ పాఠశాలలందు [illegible] [illegible] ప్రత్యేకించి [illegible] పాఠశాలను నెలకొల్పుటకు స్థానిక [illegible].

ఈ [illegible] శ్రీ [illegible] [illegible] ప్రభువుగారి [illegible] [illegible] అన్ని ప్రదానమునందు హరిజను [illegible] ఎక్కువగ [illegible] యుండుట విశేషము. ఇటుల యిక్కడ హరిజనుల యభివృద్ధికి కృషిచేయు [illegible] [illegible] దరికి [illegible] ప్రాముఖ్యముగ [illegible].

దీపావళి పండుగ

నిజామాబాదు

మొన్నటి దీపావళి పండుగ దినములలో యిచ్చటనుండు దుకాణముల ముందర దీపము లను సర్కారు అజ్ఞలేక వెలిగించినచో శిక్షకు పాత్రులగుదురని యొకటి [illegible] [illegible] గారు ప్రకటించిరి. [illegible] యైన అల్ప సామాగ్రితో [illegible] ముందు [illegible] జరుగవలెనని యాజ్ఞయిచ్చిరి.

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషానిలయమునకు ప్రోత్సాహము

దేశోద్ధారకుని సహాయము (కురుక్షేత్ర)

[illegible] విశ్వవిఖ్యాతను దేశోద్ధారక [illegible] భాషానిలయము [illegible] చేయుచున్న ప్రయత్నములు ఫలప్రదములగుచున్నందులకు [illegible] [illegible] [illegible] తమకార్యాలయము [illegible] గ్రంథములు, [illegible] [illegible] ఉచితముగా పంపెదమనిరి. ఇటుల [illegible] [illegible] [illegible] ప్రోత్సహించియుండిరి. [illegible] [illegible] [illegible] సంతోషించుచు నిలయపక్షమున [illegible] [illegible] వర్పించుచున్నారము.

ఈ క్రిందిప్రముఖులు గ్రంథసహాయము చేసినందుల కెంతయు కృతజ్ఞులము.

ఇంతవరకు ఉచితముగానొసంగబడిన గ్రంథములు, ౯౮౭,

౧	సరస్వతీగ్రంథమాల కొరకరపరు,	౧౮
౨	శతావధానులు శ్రీశేషాద్రిరమణకవులు,	౩౦
౩	శ్రీకృష్ణదేవరాయలగ్రంథమాల బళ్లారి.	౨
౪	వ్యాసకుటీరము,	౧
౫	శ్రీపురాతత్వ కోవిదప్రొఫెసరు యన్, జగన్నాథరావు	౧
౬	దేవగుప్తాపు వెంకటరమణ మూర్తిగారు	౧
౭,	వల్లూరి సూర్యనారాయణరావుగారు బి ఏ బి యల్	౧
౮	మండపేముల వెంకటశాస్త్రిగారు, బి ఏ బి యల్ టి	౨
౯	పెండ్యాల నారాయణశర్మగారు	౨
	మొత్తం	౧౦౪౫

పత్రికాధిపతులచే క్రొత్తగ అభినవసరస్వతీ దేశసేవ, ప్రారంభవిద్య, త్రివేణిపత్రిక లుచితముగ నొసంగబడుచున్నవి మాల్యాద్రి శ్రీమారిశీష కవిగారు బ్రహ్మశ్రీ విద్వాన్ పన్నిదానపు సూర్యనారాయణశాస్త్రిగారు ఆయుర్వేదభిషగ్వర శ్రీ వేటూరి శంకరశాస్త్రిగారు శ్రీయుత ఆదిరాజు సత్యనారాయణరావుగారు, (రెండవమారు) శతావధాని దోమా వేంకటస్వామిగుప్త గారు, బ్రహ్మశ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు (భాగవత, భారతగ్రంథములను) గ్రంథసహాయముచేయ సమ్ముఖులై యున్నారు మామిత్రులు శ్రీ వేటూరి రామమూర్తిగారు కీ శే తమపెద్దపత్ని పేరిట స్మారకచిహ్నముగ నొక చిన్న బీరువా గ్రంథములనుంచుట కేర్పాటు చేయుచున్నారు ప్రస్తుతము ౧౫ లు పిరాళ్ల మొసంగిరి బొమ్మిడివాస్తవ్యులగు శ్రీ విద్దనాల లక్ష్మీసత్యనారాయణయ్యగారిటు పై పుటలకు వచ్చునపుడెల్ల మాగ్రంథాలయమును సలకించుచు మాపరిశ్రమములకు సానుభూతి జూపుచున్నారు మాల్యాద్రి శ్రీమారిశీష కవిగారును శతావధానులును శ్రీ శేషాద్రిరమణకవులును తమ కవకాశమున్నపుడు యీప్రాంతీయులకు విచ్చేసి భాషాపరిబోధమొనరించెదమని శెలవిచ్చిరి ఇట్టిమహనీయుల యాదరణాప్రోత్సాహములను శ్రీ దేశోద్ధారకుని సహాయౌదార్యవిశేషములను ఆంధ్రమహాజనుల సానుభూతి వలనను అచిరకాలములో ఈభాషానిలయ భవననిర్మాణము పూర్తికాబడి సర్వాంగసుందరముగా శ్రీయాంధ్రసరస్వతీ గృహప్రవేశ మొనర్పగలదనుట నిస్సంశయము. ప్రస్తుతసంస్థానాధీశులగు శ్రీ రాజా విజయసారథిరావు బహద్దరువారుకూడ తమ సంస్థానమునందీ యాగ్రంథాలయము నుద్ధరించి పోషించుచు ఆంధ్రాభిమానము వెల్లడించగలరని యాశించుచున్నాము.

కావెలనా శర్మ
కార్యదర్శి

ఆసఫునగరు

యిలాఖా జనాబ ఖుతుబున్నిసా బేగంసాహెబా

వారి నిజామతు మాల్ నుండి మాల్యాద్రి మహమ్మదు జాఫరుహుసేన్ సా॥ వాజంగారు ఇట్లు తెలుపుచున్నారు

ఇలాక పురవాసులు వ్యవసాయదారులు కొంచెము కూడ తల్లడిల్లి బద్ధపడుటం యిదికదా వారి దీనవారల పరియాయల పోషించే దయాపరులగు జాగీరుదారు సాహెబాపై నాజాయజ దావాచేసినారు కాని తమకు యిది విజ్ఞాపన చేసుకోలేదు యెవ్వరి న ఇలాకలో నున అందరము కష్టతరంబుల పీడలులేక క్షేమంగ వుంటున్నము అక్కడి జాగీరుగ్రామాల ముఖ్యయజమానులు దొరసాని పై నింగలు చేయుటం మున్యాయముకాదు జాగీరుదారు సాహేబులగు తమ రియాయతుపై దయదలంచి యిచ్చి రక్షించుటము ఇట్టి యితర జాగీరులలో యిచ్చేవారు నెతుకబోతె దొరకబోదు నూరకాలపు పెయిలకాలపు బిగాల మహసూళ్లుగల జమీను యేలేటి మాకి జిలేక ప్రసవార్థము చిన్నపెద్దవార్లకు క్షేత్రాలు మన్నించి యిచ్చియున్నారు ప్రత్యేకం చిన్నచిన్నకులం పేదవారలకు అనగా విసండి మాన్ది చాకలివానికి, మంగలివానికి, యాదవులకు వారలకు వారల కుటుంబ సంరక్షణ పిల్లలకోసరం తగినఅంత క్షేత్రం యిచ్చియున్నారు మతభేదము లేక ఇంకా హిందువులకు మాన్యాయి వాయిమ్యలకు అయ్యవారు బ్రాహ్మలు కొందరు దేవముల దేవాలయములకు నగదు వజమీను నార్ల మొత్తం రూపాయిలుగలిగి యిచ్చి వుంచినారు యింగా కదనా తమాభార్య పిల్లలయొక్క ఆశీర్వదింపుతు వుండి సర్కారు జాగీరుపాక్కాలో దైవముతో ప్రార్థన జాగీరుదారు సాహెబా క్షేమం కోరుచున్నాము మరియు యిదేనాక ప్రత్యేకం మనుష్యులేగాక గుళ్లు గోపురాలకుకూడ నగదిమాసా జారీపుంచినారు యిట్లు యిచ్చివుండగా అనుభవించుతుకూడా యిటువంటి దయాపరులు ఖుజమానులను జాగీరుదారుపై పింక నెహ్రుబుగ మనుష్యుల గింటలో చినరాక యిది చెడుచేయ్యకుండ పుస్తున్నారు బుధావలకు ధారలు మువాలకు మహసూలు సర్కారువలెనే సాబుతులో ౦౧౦ దానా ౦౪౦ విశాల ఖుష్కి వుండెను నేడు వాటిధరలు ౨ ౨౪౦ పర్యంతరం సాల్గునుచంపులు యెక్కువఅయ్యి వున్నాది యిదేగాక యేభూముల దారా సాబకులో ౬౭౧౦ వుండెను నేడు ౧౨౧౬ ౨౦౩౦ దనుక లికనొక్కంటికి యెకరుకు ధాయం వసూలు అవుతువున్నాది, గాని జాగీరుదారుసాహెబా తమరియాయతు పోషణ మాడగలరు యెథాలాలు సాబతులో నిర్ణయంకొలదినో దాంట్ల యేమాత్రమయిన యిజాఫ చేయలేదు, తరిభారా ౬౭౧౦ నుంచి యెక్కుడ యెక్కువలేదు, ఖుష్కికి అఖరు ధారా ౧ కొంతవాటికి ౯౪౦ వున్నాది, ఇట్లు ఈతీరుగా రియాయతు దయతో వుంచినప్పటికి మళ్లీ జాగీరుదారుసాహెబా పైరియాయలతో సక్తు భరింపజాలము మొరలు ఎత్తుడి యెంతవరకు నిజవార్తగ అనబడునో

కొంతల యేమిఅభ్యంతరము లేమకదా జాగీరుదారుసాహెబా వొక్క ఖాన్దాన్ మనుష్యుని సర్కారుఅలీ అను మంచి మొకద్రరు చేసియున్నారు ఖానూన్దాన్ మనుష్యుని తమరుద్ర శిరపు యీజాగీరుదారు సాహెబావేచెయ్యలేము చాలాగ మువారులకు మహరూస జంలా అదాలుతో వరెండు వయిలాఖలు పాయెగాల జాగీరులలో ఖానూన్దాన్ మనుష్యుల వెతకి చేస్తువున్నారు మంచి ఖానూన్దాన్ వారిని తకురుకు చెయుటంలో యేమి విచిత్రమైన మాటవున్నది యిదియే కష్టతరమైన శికాయతు బల్కి రయాయలకు సంతోషపడె సమయముకదా జాబితన ఖానూన్ పనిచేసే హాకిం మొకద్రరు అయ్యివున్నారు వారల భర్యాములు వఖుబవఖుపై న్యాయశాసనముకొరవు తెలుస్తుండికదా కొంతకాలం డత్తో మామాజాలక చెమవసం జాగీరుచాహించె వారల అభిప్రాయము యిదికదా ఆవద్దపు సంగతులతో బనునాం చెయ్యవలెకాని యాదివుంచ వుంచవలసినది ఖానూన్ నతీజాతో అఖరువెళ్లజాలరు వారలకు తెమ తెప్పవదితలజవాబు యిచ్చేలోసరం రూఢిగ వుంటారెను.

యీజాగీరు ముస్తన్న వుండివున్నాది బలేహాబు జాగీరు ముస్తన్న అవుటంవలన యేఆహకాం వఖానూన్ సర్కారుఅలీ ముతాలుక మాల్ వ అదాలుతో వాటి సంబంధించి న్యాయశాసనం తామీలు చెయ్యబడుతూవున్నాది వాటికిలాపు వర్తి యేమాత్రం వ్యతిరిక్తం చేసుటంలేదు యెంత వ యెన్నివార్తలు మీ వర్తమానపత్రికలో వ్రాయబడినయినవో అది అంత అబద్ధంవున్నాది, యేమేవార్తలు షికాయతుగా తెల్పి వుండిరో అవి అబద్ధము యెవ్వరు నిజవార్తలుగా నిర్ణయంచేసినారో సుబూతులో అబద్ధము అయ్యిపోయినవి యేలాటి సుబూతు షికాయతు చేయజాలలేదు అట్టిషికాయతు తరుపియ న పైసలాకూడ సదరు మహకమ జాగీరు నుంచి అయ్యి వున్నాది.

కీ. శే రాజాబహద్దూర్ రాయ్జగ్ మోహన్లాలుగారి సానుభూతి సభ

కీ శే రాజాబహద్దూర రాయ్జగ్మోహన్లాలుగారి విరహమువలనిదుఃఖమును దెల్పుటకై శని వారము ౨౬ వ తేదినాడు వివేకవర్ధనీ నాటకశాలలో సాయంత్రము ౯ గంటలకు ప్రధాన న్యాయాధిపులగు నవాబ్ మిర్జాయార్జంగుబహద్దూరి గారి యధ్యక్షత్వమున సభజరుగును

మీరు డబ్బు మిగుల్చుకొనుటకు మార్గము

EDSU Fabrics

అనేక జనులవలె, నీవు వస్తువులను కొనునపుడు డబ్బును మిగిలించుకొనదలచితివేని, యడ్సు వస్త్రముల వలని లాభమును పోగొట్టుకొనకుము

ఈవస్త్రముల అంగడి పథ్థర్ గట్టి వద్ద అలాఉద్దీన్స్ బిల్డింగులో నున్నది అక్కడ, నీ ఉపయోగమునకు అనుకూలించునట్టి, అనేకరకముల గుడ్డలున్నవి క్రొత్తఛాయ కలిగి మనోహరములైన కోటుగుడ్డలును, సొగసుగానుండు షర్టుగుడ్డలును, చీరెలకుపయోగించు నీటైన వాయిలులును, మోదలైనవిగలవు ఇవన్నియు ఇతరములైన గుడ్డలకంటె చాలా తక్కువ ధరకు దొరకుచున్నవి.

అదెందువల్లననగా ఈ సరకంతయు నేరుగా యంత్రశాలల నుండి నీకు చేరుచున్నది. నీవు మధ్యవర్తుల లాభమునకు యేమియు చెల్లించుటలేదు.

(క్రింద తెల్పియుండు దరలు హాలీ సిక్కా)

కోటు గుడ్డలు

అన్నిరకముల సొగసుకలవు దిట్టమైనగుడ్డలు అనేకతరహాలుగానున్నవి పలువిధముల రంగులుగలవి అవి చక్కగా సంపోర్ణను హాయి కలిగించును ఉతికినను రంగుపోదు ఇటువంటి కోటులనే ఇతరులు సాధారణముగా గజకి ౧౧ అణాలకుపైగా అమ్ముచున్నారు అయినప్పటికి ని యీకోటులుగజకి ౧౦ అణాలంత తక్కువ వెలనుండి యివ్వబడుచున్నది

షర్టు గుడ్డలు

క్రొత్త రకముల లో అందమైన సరకు నీ కిటువంటిది కావలెనన్న అటువంటిది దొరకును గజకి ౯ అ పైనుండి ఇటువంటివెల మరియొక్కడను దొరకదు.

పరపుగుడ్డలు

సాటిలేని రకము. గట్టిగానుండును. గ్యారంటీయివ్వబడును. ౫౪" వెడల్పు, గజకి ౧౧అణాలనుండి ౭౨" వెడల్పు గజకి౧౩అ.౯ పైనుండి౮౦'వెడల్పు గజకి౧౫అ.పైనుండి

మధ్యాహ్నపు టేబిల్ గుడ్డలు

అతిరమ్యమైన అల్లికపట్టెఅంచులుగలవి. ఒక్కొక్కటి రూ ౧-౧-౩ నుండి మాత్రమే. వాటితో తులతూగు చేతిగుడ్డ డజను ౧కి రూ ౨-౮-౦

ఇది యడ్సువస్త్రముల అంగడి ఉండుచోటు,
అల్లాఉద్దీను బిల్డింగు- పథ్థరుగట్టి.

యడ్సు వస్త్రముల తక్కువ వెలల వలన లాభమును పొందుడు

EDSU Fabrics

యడు వస్త్రములు అల్లాఉద్దీన్ బిల్డింగ్, పథ్థరుగట్టి, హైదరాబాద్.

స్వరాజ్యాందోళన పరిస్థితులు

బొండాడపురం కాపురస్థురాలగు వారణాసి సీతమ్మగారు గోలుసు లాగి జైలునాసి వీరభారతి పత్రికల బంచినందుకు భీమవరం మేజస్ట్రేటుగారామెకు ౧౫ రూపాయలుగాని ఆరు వారములు కఠిన శిక్షగాని విధించిరి. భీమవరం సబ్ మేజస్ట్రేటుగారు తణుకులో గ్రాంకటూ చలపతిగారికి నిషిద్ధ ప్రకటనలు వీరివద్ద దొరికెనందున క్రిమినలు లా సవరణ చట్టముక్రింద ౬ మాసముల కఠిన శిక్షను విధించిరి. శ్రీయుత అల్లూరి రామకృష్ణంరాజుగారికి ౬ నెలల కఠిన శిక్షయు ౧౦౦ రూపాయల జరిమానా చెల్లింపనిచో ఆరు వారములు అదనపు శిక్షయు విధింపబడెను. భీమవరం సబుమేజస్ట్రేటుగారు మరియు నలుగురికి ప్రెస్సు ఆక్టుక్రింద ఒక సంవత్సరము కఠిన శిక్షయు ౫౦ రూపాయల జరిమానా చెల్లింపనిచో ౩ మాసముల కఠినశిక్షను విధించిరి.

నవంబరు ౧౭ వ తేదీన నెల్లూరుజిల్లాలోని పల్లిపాడు కాంగ్రెసు ఆశ్రమమును పోలీసువారు సోదాచేసి ఒక నేతగానిని అరెస్టుచేసిరి.

సర్ వాట్సన్ హత్యా ప్రయత్న నేరము నందు అలిపూరు ప్రత్యేకజడ్జిగారు ఒకరికి ద్వీపాంతరవాస శిక్షను, ఒకనికి ౧౦ సంవత్సరముల శిక్షను, మరియొకనికి ౨ సంవత్సరముల శిక్షను విధించి మరి ముగ్గురిని వదలివేసిరి. వారిని వెంటనే బెంగాలి ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేసిరి. నవంబరు ౧౬ వ తేదీనాడు బొంబాయిలో గిర్గాంబాలు రోడ్డునందొక యింటిపై దాడివెడలి సి. ఐ. డి. పోలీసులు ఒక స్త్రీని అరెస్టుచేసి కొన్ని కాంగ్రెసుముద్రణవస్తువులనుకొనిపోయిరి. మరునాడు మరియొక యింటిపై దాడివెడలి ఒక కాంగ్రెసు ప్రచారకుని అరెస్టుచేసి కాంగ్రెసు రహస్య ఫారములను వశపరచుకొనిరి. బులియన్ యక్స్ఛేంజి దగ్గర ౪ గురు పికెటర్లు అరెస్టుచేయబడిరి.

కలకత్తాలో నాయకు అను దేశభాష దినపత్రిక యిదివరకు చెల్లించి యుంచిన ధరావత్తును ప్రభుత్వమువారు భుక్తపరచుకొని యింకను మరల ౨౦౦౦ రూపాయల ధరావత్తు కోరిరి.

బొంబాయిలో ధాన్యపు వర్తక సంఘమునకు కార్యదర్శియగు లక్ష్మీదాసుగారిని ౧౬ వ తేదీ పిలిపించి శాసనోల్లంఘన ఉద్యమమున పాల్గొనరాదని ఆజ్ఞాపించిరి.

విరుధునగర వాసులగు శ్రీ కృష్ణస్వామి నాయుడుగారిని, మైనారిటీలు న్యాయము వరదయ్యరు గారిని అరెస్టుచేసినారనియు తిరుచాచలం నాయుడుగారిని ౬ రోజులు రిమాండునందుంచుదురనియు తెలియుచున్నది.

మధుర జైల్లోని కాంగ్రెసు కరపత్రములు పంచిన యిద్దరికి అడిషనలు జిల్లా మేజస్ట్రేటుగారు ౬ నెలల కఠిన శిక్షను విధించిరి.

ఆగస్టు ౫ వ తేదీనాడు తిరుమంగలంలో కల్లుసాలలకు వెళ్ళరాదని ప్రచారముచేసిన ఆరుగురు స్వయంసేవకులకు ౧, ౪ ముద్దాయిలకు ౭ నెలల కఠినశిక్షయును ౫౦ రూపాయలు జరిమానాయును, ౨ వ ముద్దాయికి ౨ నెలల కఠినశిక్షయు ౧౦౦ రూపాయలు జరిమానా చెల్లింపనిచో మరి ౩ నెలలు, ౩ వ ముద్దాయికి ౨ నెలల కఠిన శిక్షను విధించిరి.

అలహాబాదు విశ్వవిద్యాలయపు నూతన హాస్టలును సోదాచేసి పోలీసువారు యిద్దరు యువకుల నరెస్టుచేసినట్లు తెలియుచున్నది.

వెంకటాపూర్ గ్రామ మునసబు అడవి సత్యాగ్రహులకు సాయపడెనని వారికి ౬ నెలల కఠిన శిక్ష విధింపబడెను.

నవంబరు ౧౪ వ తేదీనాడు కేరళ దినోత్సవ సందర్భమున కాంగ్రెసు వాలంటీర్లు విదేశ వస్త్ర దుకాణములను పికెటింగుచేసి విదేశవస్త్ర దహనముల గావించి యూరేగింపు జరిపిరి వారిలో ౭ గురు అరెస్టు చేయబడిరి.

ఇటీవలనే డిటెనూగానుండిన చిరంజీ లాల్ షరాఫ్ ను కలకత్తాలో అరెస్టుచేసిరి. మరి ౬ గురిని నవంబరు ౨౫ వ తేదీవరకు రిమాండునందుంచిరి

కన్ననూరులో నలుగురు వాలంటీర్లను ౧౧ వ తేదీ అరెస్టుచేసి పోలీసు లాకప్పులోనుంచి ౧౨ వ తేదీ వదలివేసిరి.

ఎరవాడ జైలునుండి ౩ రోజులక్రింద పారిపోయిన ఒక కాంగ్రెసు ప్రచారకుని ౧౪ వ తేదీనాడు అరెస్టుచేసి ౧౦ రోజులు రిమాండు నందుంచిరి

బొంబాయి నగరమున ధాన్యపు దుకాణములను, సైకిలు దుకాణములను, విదేశ వస్త్ర దుకాణములను పికెటింగు చేసిన ౮ మందికి కాంగ్రెసు వాలంటీర్లకు ౪ నెలలు మొదలు ౬ నెలల వరకు శిక్ష విధించిరి.

నవంబరు ౧౪ వ తేదీన బొంబాయి ప్రధానరాజధాని మేజస్ట్రేటుగారు కాంగ్రెసు పోస్టుమాస్టరు అను ఒక హిందూ యువకునకు క్రిమినలు లా సవరణచట్టము క్రింద ౬ నెలల కఠిన శిక్షను ౫౦ రూపాయల జరిమానాను విధించిరి.

గ్రాస్బీకాట్సు కేసునందు ప్రత్యేక ట్రిబ్యునలు ౧౦ వ తేదీన తీర్పు చెప్పెను. నిందితునకు యావజ్జీవ ద్వీపాంతరవాసమును విధించెను. ఈ సంవత్సరము ౧౯౩౦ వ సంవత్సరపు ఆర్డినెన్సు యొక్క ౩ వ సెక్షను ననుసరించియు, దాని ప్రకారము నిందితునికి ఉరిశిక్ష విధింపవలసి యున్నను నేరము జరిగినప్పుడు నిందితుని వయస్సు తక్కువగా నుండుటచే ఆ సెక్షను ననుసరింపనవసరము లేదని ట్రిబ్యునలు వారు నిర్ణయించిరి

ఢాకా సెంట్రలుజైలు సూపరింటెండెంటు మిస్టరు హడ్సను ఆసుపత్రి మోటారులో పోవుచుండగా పోస్టాఫీసు దగ్గరగా ఎవరో వారిపై తుపాకి ప్రయోగించిరి. రాత్రి జైలుఅధికారులు వారిని కలకత్తాకు తీసుకొనిపోయినారు మెడమీదను వీపు మీదను మంచి గాయములు తగిలెను.

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయాధిపతిగారును ముఖ్యజడ్జీగారును గులాబ్చందు హీరాచందుగారికి క్రిందికోర్టువారు విధించిన ౧౮ నెలల కఠినశిక్షను ౨౦౦౦౦ రూపాయల జుల్మానాను రద్దుచేసిరి. ఇంతకుముందు బొంబాయి జిల్లామేజస్ట్రేటుగారు విధించిన యుత్తరువును ఉల్లంఘించినవాడు కాలేజీయు వారందరోజులు బొంబాయిలో ఉండుటకు అక్కరలేదనుట యుక్తము కాదని ఉత్తరువు గవర్నమెంటువారికి తగ్గించుటకు అధికారము లేదనియు న్యాయమూర్తి అభిప్రాయపడెను.

అలహాబాదు ఒడంబడిక డాక్టరు అన్సారీగారి యభిప్రాయము

"ఈ ఒడంబడిక ఇండియా స్వాతంత్ర్యమును వృద్ధిచేయుటకు ఇంతకుముందెన్నడు సాధింపబడనంత ఎక్కువ కార్యమును సాధించినది. ఇందుకు తోడ్పడినవారందరు ప్రశంసనీయులు ప్రబలమగు యుండియాకును సమాధానము కుదురవలెనను కోరికగలవారందరు యిప్పుడిండియాలో నిజముగా నుండు పరిస్థితిని అందరికి తెలియజేయుటకు ఐకమత్యముతో యత్నింపవలెను. ఒడంబడికను నష్టపరచుటకు చేయబడిన ప్రయత్నములకు వ్యతిరేకముగా నిప్పుడు ఎవరుగాని ఏమన్నను సాధ్యముగాని శక్తి నేలువరుచునది.

ఆర్డినెన్సుబిల్లు చర్చ

నవంబరు ౧౫ వ తేదీనాడు అసెంబ్లీలో ఆర్డినెన్సుబిల్లుచర్చ జరిగెను. సెలెక్టుకమిటీవారు ఈబిల్లు నందుచేసిన సవరణలను మిస్టరు అరిఫ్ ప్రశంసించుచు, ప్రభుత్వమువారింతో యధార్థముగా మారి బిల్లులను ఎన్నో ముఖ్యములగు మార్పులు చేయుట కంగీకరించినదని చెప్పుచు, అట్టిమార్పులవలన బిల్లు నిరుపయోగము కాలేదని శాసనసభవారికి చెప్పుచు, హైగుగారు (హోం మెంబరుగారు) ఆదరించిరి.

బిల్లును ప్రతిఘటించుటకు పండితులైనవారు మహమ్మద్ షాఫీ సాహుగారు చెప్పిరి. మరి కొందరు మార్పులనుగూర్చి రంగయ్యగారు మాట్లాడిరి. మా ప్రజలకు స్వాతంత్ర్యము నిర్బంధమును కలిగించుచున్నది..... శాసనసభవారు వేరుగా, అట్టి బిల్లువలన దేశముయొక్క ఆర్థికస్వాతంత్ర్యము బిల్లువలన రాజకీయ స్వాతంత్ర్యమును, వ్యక్తియొక్క హక్కులను భంగపరచుచున్నది." అని రంగయ్య గారు తీవ్రముగా ఉపన్యసించిరి.

మరికొందరు చర్చజరిపినపిమ్మట సర్ జార్జి రెయినీగారు ప్రతికూలముగా మాట్లాడుచు భారత శాసనసభకు గాని ఆర్డినెన్సును శాసనముగా తీసివేయునధికారము లేదనియు మూల హక్కులను యీ బిల్లు తీసివేయుచున్నదనియు, అందువలన యీవిషయము ప్రజలయొక్కయు హైకోర్టులయొక్కయు అభిప్రాయమును తెలిసికొనవలెననియు చెప్పిరి.

హైగుగారు ప్రభుత్వపక్షమునందు కాంగ్రెస్సు సత్యాగ్రహమును తనవృత్తిలో కాంగ్రెసునాయకులు వారియుద్దేశ్యముల నెరవేర్చుకొను యుద్ధకాలము, తనని తెలియుచున్నవారు శాసనోల్లంఘనమునకు ముఖ్యముగా పూర్తిగా సహింపవలెననియు, అధికారమును ఒకరినుండి ఒకరికి మార్చునవసరమని అట్టివారు అడ్డుపడుటను నివారించుటకు సాధనము ముఖ్యావసరమనియు, ఆర్డినెన్సుబిల్లు శాశ్వత కాలమునకు శాసనసభవారు దానికి సమ్మతింపవలెననియు చెప్పిరి. పిమ్మట సెలెక్టుకమిటీవారు బిల్లును సమ్మతించి చేయవలెనని చేసినప్రతిపాదనపై సమ్మతము గ్రహింపబడెను ౫౦ మంది అనుకూలముగను ౩౩ మంది ప్రతికూలముగనుండిరి. కావున ప్రతిపాదన నెగ్గెను. సరోజినీనాయుడుగారు సెలెక్టుకమిటీ గా పంపకుండినయెడల ఆర్డినెన్సుబిల్లును విరమింపవలెనని కోరిరి. అది అంగీకరింపబడలేదు.

REG No 3?5

RegNo.M.2185

STAMP

Printerand publisher by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.